# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శనివారం 22, జులై 2023 8 పేజీలు


## ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం



2 లో..

-లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలో గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్ట్‌లు వాగులలో వదరనీరు చేరుతుందని, వరద పరిస్థితులలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

# కడెం ప్రాజెక్టుకు భారీగా... వరద నీరు



వివరాలు 2 లో..

మరో రెండు రోజుల పాటు భారీ వర్షసూచన



- మొరాయిస్తున్న 4 గేట్లు
- గేట్స్ తెరచుకోకపోవడంతో భయాందోళనలో జనాలు
- పూర్తిగా ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం అంటున్న ప్రజాప్రతినిధులు
- ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి అన్న ఎమ్మెల్యే రేఖా, కలెక్టర్ వరుణ్‌రెడ్డి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉగ్రరూపం దాలుస్తున్నాయి. కడెం వాగు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో కడెం ప్రాజెక్టుకఉ భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. వరద ఉధృతికి తగ్గట్లుగా ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు పంపేందుకు ప్రయత్నించిన కడెం ప్రాజెక్టు అధికారులకు మళ్లీ షాక్ తగిలింది. ప్రాజెక్టు లెవల్ 695 అడుగులు దాటడంతో వరదనీటిని కిందికి వదిలే ప్రయత్నంలో ఏకంగా ఆరుగేట్లు మొరాయించాయి. దీంతో షాక్‌కు గురైన సిబ్బంది హుటాహుటిన మ్యానువల్‌గా గేట్లను ఎత్తే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ముగ్గురు సిబ్బందిపై తెనెటీగలు దాడిచేశాయి. అయినా సిబ్బంది గేట్లను ఎత్తేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. గత ఏడాది వరద మహోగ్రరూపంతో కడెంను ముంచెత్తడంతో ప్రమాదం నుంచి అదృష్టవశాత్తు బయటపడింది. ఆ సమయంలో పాడైన మూడు గేట్లను మరమ్మత్తులు చేసినా ఫలితం లేనట్లుగానే తెలుస్తోంది.

2లో...

# జిల్లాలో బోదకాల వ్యాధి నిర్మూలనకు..... చర్యలు

2 లో..

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

జిల్లాలో బోదకాలు వ్యాధి నిర్మూనలకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్ టెబ్రివాల్‌తో కలిసి బోదకాలు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బోదకాలు వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ క్రమంలో ఆగస్టు 10వ తేదీ నుండి జిల్లాలోని ప్రతీ గ్రామంలో అందరికి బోదకాలు వ్యాధి నిర్మూలన మాత్రలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు... అప్రమత్తంగా ఉండాలి

రామగుండం సిపి రెమా రాజేశ్వరి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డీసిపీ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులకు సూచనలు ముందస్తు జాగ్రత్తలను సూచించారు.

2లో...










# జిల్లాలో బోదకాలు వ్యాధి నిర్మూలనకు చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో బోదకాలు వ్యాధి నిర్మూనలకు సంబంధిత అధికారుల సమన్వ యంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్ టెబ్రివాల్‌తో కలిసి బోదకాలు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బోదకాలు వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ క్రమంలో ఆగస్టు 10వ తేదీ నుండి జిల్లాలోని ప్రతీ గ్రామంలో అందరికి బోదకాలు వ్యాధి నిర్మూలన మాత్రలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలోని విద్యార్థులకు మాత్రలు అందించాలని, అంగన్‌వాడీ టీచర్లు తమ పరిధిలోని ప్రతీ ఒక్కరికి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటిని సందర్శించి మాత్రల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించి అందరూ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు ప్రజలకు తెలియజేయాలని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామాల పరిధిలో టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. సంబంధిత శాఖల అఇకారుల సమన్వయంతో పనిచేసి ప్రతీ ఒక్కరికి మాత్రలు అందేలా కృషిచేయాలని,




బోదకాలు వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించేలా దృష్టిసారించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా తదితర విషవ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సి న జాగత్రలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టుకు భారీగా వరదనీరు

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉగ్రరూపం దాలుస్తున్నాయి. కడెం వాగు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో కడెం ప్రాజెక్టుకఉ భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. వరద ఉదృతికి తగ్గట్లుగా ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు పంపేందుకు ప్రయత్నించిన కడెం ప్రాజెక్టు అధికారులకు మళ్లీ షాక్ తగిలింది. ప్రాజెక్టు లెవల్ 695 అడుగులు దాటడంతో వరదనీటిని కిందికి వదిలే ప్రయత్నంలో ఏకంగా ఆరుగేట్లు మొరాయించాయి. దీంతో షాక్‌కు గురైన సిబ్బంది హుటాహుటిన మ్యానువల్‌గా గేట్లను ఎత్తే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ముగ్గురు సిబ్బందిపై తెనెటీగలు దాడిచేశాయి. అయినా సిబ్బంది గేట్లను ఎత్తేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. గత ఏడాది వరద మహోగ్రరూపంతో కడెంను ముంచెత్తడంతో ప్రమాదం నుంచి అదృష్టవశాత్తు బయటపడింది. ఆ సమయంలో పాడైన మూడు గేట్లను మరమ్మత్తులు చేసినా ఫలితం లేనట్లుగానే తెలుస్తోంది. వరుసగా కురుస్తున్న వర్షాలతో దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల వరద ప్రాజెక్టుకు పోటెత్తడంతో గేట్లనఉ ఎత్తే సమయంలో ఆరుగేట్లు మొరాయించాయి. గత వరదలతో పూర్తిగా దెబ్బతిన్న 2,3,18వ నంబర్ వరదగేట్లు మరమ్మత్తులు చేసినా కౌంటర్ బెడ్లు పూర్తికాకపోవడంతో ఈసారి ఈ గేట్లను ఎత్తలేమని చేతులెత్తేసిన అధికారులు ఇదే సమయంలో 6,8,12,16 నెంబర్ గేట్లు మొరాయించడంతో డేంజర్ జోన్‌లో పడింది. మొత్తం 18 గేట్లకు గానఉ 14 గేట్లను ఎత్తి 155169 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. అధికారులు వరద 3.50 లక్షల క్యూసెక్కులు దాటితే మిగిలిన గేట్లు లేవకపోతే ప్రమాదం తప్పదన్న ఆందోళన కడెం ప్రాజెక్టు అధికారుల్లో కనిపిస్తోంది. కడెం ప్రాజెక్టును జిల్లా







కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్

నాయక్‌లు సందర్శించారు. అక్కడి అధికారులను ప్రాజెక్టు పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరదనీరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో ఎంతగా ఉందని అధికారులను అడిగి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముందు గ్రామాల్లోని ప్రజలను అలర్ట్ చేయాలని చెప్పారు. 12 గేట్ల ద్వారా నీటిని వదలడం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. ముందు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, యువత చురుకుగా ఉండాలని కోరారు. వారివెంట ప్రజాప్రతి నిధులు, వారి వ్యక్తిగత సిబ్బంది, సహాయ చర్యల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట నీటి పారుదలశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్ట్‌లు వాగులలో వదరనీరు చేరుతుందని, వరద పరిస్థితులలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, తహసిల్దార్ పిన్న రాజేశ్వర్‌తో కలిసి మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది తీరం, ఎన్.టి.ఆర్. నగర్, రామ్‌నగర్, రాళ్లవాగు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు



అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల సహాయర్థం సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం. 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో గల మాతా శిశు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, ఆర్.ఎం.ఓ. భీష్మతో కలిసి సందర్శించి ఆసుపత్రిలోని పలు వార్డులు, ల్యాబ్‌ను పరిశీలించారు. మహిళలకు, గర్భిణిసులకు మాతా శిశు కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు గర్భం దాల్చిన వెంటనే తమ వివరాలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదు చేసుకోవాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవం ఆసుపత్రిలో చేసుకోవాలని తెలిపారు. న్యూట్రిషన్ కిట్, కేసిఆర్ కిట్ అందించడం జరుగుతుందని తెలిపారు. నస్పూర్ మండలంలోని తోళ్లవాగు ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్‌తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డీసిపీ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులకు సూచనలు ముందస్తు జాగ్రత్తలను సూచించారు. మంచిర్యాల జోన్ చెన్నూర్ మండలం, బతుకమ్మ వాగు వంతెన సైడ్ వాల్ మరమ్మత్తు పనులు, కోటపల్లి మండలంలోని అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్, అన్నారం సరస్వతి బ్యారేజ్‌లను సందర్శించి ప్రాణహీత వరద ఉద్రుతిని పరిశీలించారు. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పాత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి ముందస్తుగా తరలించాలని అన్నారు. పట్టణంలోని చెరువులు, వివిధ ప్రాజెక్ట్‌ల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించి, నిఘా ఉంచాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ ఐపిఎస్, జైపూర్ ఏసీపీ మోహన్, చెన్నూర్ టౌన్ ఇన్స్‌పెక్టర్ వాసు దేవా రావు, చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్, కోటపల్లి ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీ రోడ్డు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు సరిగా లేకపోవడంతో వర్షానికి గుంతలు పడిన రోడ్లపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించచాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్‌చేశారు. శుక్రవారం ఆయన రోడ్లను పరిశీలించిన మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్‌లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే రామగుండం ఎమ్మెల్యే, మేయర్ స్థానిక ప్రజలను విస్మరించారని అన్నారు. ఒకసారి 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీ రోడ్లను పరిశీలించాలని డిమాండ్ చేశారు. కాలనీ ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని, పూర్తిగా రోడ్డు బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలటిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నాయకులు వెంకట రమణ, శ్రీను, కాలనీవాసులు కోటగిరి శ్రీనివాస రావు, విక్టర్, కనకయ్య, శ్రీనివాస్, సుజిత్, విజయ్, సదానందం, రాజమౌళి, మోహన్, నర్సింహ మూర్తి, శైలజ, స్వప్న, అన్నపూర్ణ తదితరులున్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ముస్లిం నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్‌ను పట్టణానికి చెందిన ముస్లిం నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందించి, అభినందించారు. ఇందులో మౌలానా, లైఖుల్లా సాహబ్ ఖాస్మీ, ముఫ్తి ఇస్తెకామ్ ఖాస్మీ, ముఫ్తీ ఇంతియాజ్ ఖాన్, ముఫ్తీ షఫీక్, అసదీ, మౌల్నా సదయ్యత్, తౌసిఫ్ అహ్మద్ అసదీ, హఫీజ్ మహ్మద్ ఖాజా పాషా, జుబేర్, మహ్మద్ ఫైజాన్, సయ్యద్ అబ్బు, సయ్యద్ ఇమ్రాన్, మొహమ్మద్ తదితరులున్నారు.

# కడెం ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి** :జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఎమ్మెల్యే రేఖా నాయక్‌తో కలిసి కడెం ప్రాజెక్టును సందర్శించి డ్యామ్ గేట్ల వద్ద నీటి సామర్థ్యాన్ని పరిశీలించారకు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కడెం ప్రాజెక్టు ఎగువన కురుస్తున్న వర్షానికి భారీగా వరదనీరు పొంగి పొర్లుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 696.200 అడుగులుగా ఉంది. ఇన్‌ఫ్లో 159230 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచిచ చేరు తుంది. ఔట్‌ఫ్లో 162000 క్యూసె క్కులుగా విడుదల చేస్తున్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డేంజర్ జోన్‌లో నుంచి బయటపడిన కడెం ప్రాజెక్టు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం కురుస్తున్న ఏకధాటి వర్షాలతో ప్రాజెక్టులోకి చేరుతున్న వరదనీరును ముందు జాగ్రత్తగా ప్రాజెక్టు 14 గేట్లు తెరిచి ఎగువనుంచి వస్తున్న వరదను గేట్ల ద్వారా బయటకి పంపిస్తున్నామని తెలిపారు. గత



రాత్రి నుంచఇ కడెం ప్రాజెక్టు ఎగువ భాగంలో కురిసిన వర్షాలకు సుమారు లక్ష అరవై వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లోగా ప్రాజెక్టులోకి చేరుతుండడంతో ప్రాజెక్టు 18 గేట్లలో 14 గేట్లు పైకెత్తి 160,000 క్యూసెక్కులను బయటకు పంపుతున్నామని మిగతా నాలుగు గేట్లు మొరాయించడంతో ముందు జాగ్రత్త చర్యగా పూర్తాస్థాయి నీటిమట్టం కంటే సుమారు 5 నుంచి 6 ఫీట్ల తక్కువగా మెంటైన్ చేస్తున్నామని అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. అలాగే కడెం ప్రాజెక్టు దిగువ ప్రాంత ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని, అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్లరాదని, ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకూడదని అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు నర్స పూర్(జి), గొల్లమాడ కల్వర్టులను పరిశీలించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# నిర్మల్ వార్త

# కాలు జారిందా... నడ్డి విరుగుడే..!

**- వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిత్తగా మారిన రోడ్డు**
**- మరీ అధ్వాన్నంగా మారిన తహసిల్దార్ కార్యాలయం రోడ్డు**
**- చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎంపిపి, జడ్పిటిసి, సంబంధిత అధికారులు**

కుభీర్, ప్రభాతవార్త :

గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలో ఉన్న రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. కాలుజారి పడితే నడ్డి విరుగుడే అన్నట్లుగా మారాయి. ముఖ్యంగా తహసిల్దార్ కార్యాలయంకు వెళ్లే రోడ్డు మరీ అధ్వాన్నంగా తయారయ్యింది. ఈరోడ్డు గుండా వందలాది మంది రైతులు, ప్రజలు కార్యాలయానికి వచ్చి వెళ్తుంటారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ, రైతువేదిక, అంగన్‌వాడీ కేంద్రం, ప్రైమరీ స్కూల్‌కు విద్యార్థులు ప్రతీరోజు వెళ్లి వస్తుంటారు. నడవడానికి వీలులేకుండా ఉన్న ఈ రోడ్డుపై ప్రతీరోజు తహసిల్దార్‌తో పాటు మండల నాయకులను సైతం కార్యాలయంకు వస్తుంటారు.



ఒక్కరుకూడా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు కార్లు, మోటారు సైకిల్‌పై వెళ్తుండడంతో చిత్తడిగా మారిన రోడ్లు వారికి కనిపించడం లేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ కాలినడకన వెళ్లేవారు చిత్తడిగా మారిన రోడ్డుపై నడవాలంటే జంకుతున్నారు. మండల కేంద్రంలోనే రోడ్ల పరిస్థితి ఇలా ఉంటే మారు మూల గ్రామాలలో రోడ్ల పరిస్థితి ఎలా ఉంటు oదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చేసేది జానెడు, ప్రచారం బారెడు అన్నట్లుగా అధికారుల, ప్రజాప్రతినిధులు వ్యవహ రిస్తున్నారని, పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్య లపై దృష్టిసారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు. రోగాలపై

**- అప్రమత్తంగా ఉండాలని చెప్పడం కాదు : బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిల నాగేందర్**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్ర మత్తంగా ఉండఆలని పేపర్లలో ఫోటోలకు పోజులిచ్చి చెప్పడం కాదు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వెళ్లి మురికి కాలువలు, రోడ్ల పరిస్థితి ఎలా ఉందో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కానీ కొందరు నాయకులు గ్రామాలలోని సమస్యలు పట్టించుకోకుండా పేపర్లకు ఫోటోలకు ఫోజులిచ్చి దిగడం కాదన్నారు. వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చెప్పడం కాదు, చాలా గ్రామాలలో రోడ్డు సౌక ర్యం బాగా లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గుంతల మయంగా ఉన్న రోడ్లతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న ప్రజాప్రతినిధులు కనిపించడం లేదు. ఫోటోలకు ఫోజులిచ్చి చెప్పడం కాదు, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. అప్పుడే నాయకుడిగా గుర్తింపు వస్తుంది. ఫోటోలకు ఫోజులిస్తే నాయకులు అయిపోరు.

# కోతకు గురైన సిద్దాపూర్ బ్రిడ్జిని పరిశీలించిన ఆప్ నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా దంచికొడుతున్న కొడుతున్న వర్షాల వల్ల నిర్మల్ జిల్లాలోని సిద్దాపూర్ బ్రిడ్జి కోతకు గురైంది. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఆప్ నాయకులతో కలిసి సిద్దాపూర్ బ్రిడ్జిని పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బ్రిడ్జి మొదటి భాగంలో కోత కోతకుగురైందని ఆయన తెలిపారు. ఈ వర్షానికి బ్రిడ్జి పగుళ్లుతేలి ప్రమాదకరస్థాయికి చేరుకుందని ఆయన తెలిపారు. సయ్యద్ హైదర్ మాట్లాడుతూ సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టు గేట్లు వదలడంతో దాని పరివాహక ప్రాంతాలైన సిద్దాపూర్ బ్రిడ్జి పైనుంచి వర్షపు నీరు ప్రవహించడంతో బ్రిడ్జి గుంతలుగా మారింది. ఆ బ్రిడ్జిదాటి నిర్మల్ పట్టణం నుంచి కౌట్ల, సిద్దిలకుంట, వెల్మల్‌ఖ గ్రామ ప్రజలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దీంతో అక్కడికి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బ్రిడ్జిని పరిశీలించడం జరిగిదని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట రవి, అకీఫ్, మోసెబ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా ఉంటా

**- డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్ కుమార్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తల్లితండ్రులు లేని అనాథలే కాకుండా పేదవిద్యార్థులందరికీ ఎళ్లవేళలా అండగా ఉంటానని డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం భైంసా పట్టణంలోని వివేకానంద ఆవాసంలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. సమాజంలో తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారకు. విద్యను మరింతగా ప్రోత్సహిస్తానని, ఏదైన ఆర్థిక ఇబ్బందులు ఉండే తొలగించేందుకు కృషి చేస్తానని చెప్పారు. తల్లితండ్రులు లేరని బాధపడవద్దని, ఏ ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవాసం నిర్వాహకులు నారాయణ, లింగారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు పెండప్ కాశీనాథ్, మహేష్, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో యువకుల చేరిక


ఖానాపూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ నాయకత్వాన్ని బలపరుస్తు శనిగారపు శ్రావణ్ ఆధ్వర్యంలో ఏర్వచింతల్ గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్దిని ప్రతీ ఒక్కరికి తెలిసేవిధంగా చేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పారఋ్టని గెలిపించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో కొడారి రంజిత్, జెట్టిసాయి, పవన్, ఆకుల నవీన్, గడ్డం వెంకటేష్, దర్శనాల శ్రావణ్, పొలాస మహేష్, ఆకుల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ప్రమాణీ స్వీకారంలో పాల్గొన్న రామారావు పాటిల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ నూతన అధ్యక్షులు నియమింపబడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ పాల్గొన్నారు. జాతీయ నాయుకలు మురళీధర్‌రావు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావులతో మాటా మంతి పాల్గొనడం జరిగింది. వీరితో పాటు జిల్లా సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, నగర్ నారాయణరెడ్డి, రవిపాండే, రావులరాంనాథ్, అంజుకుమార్‌రెడ్డి, నూతుల భూపతిరెడ్డి, సాదం అరవింద్ ఉన్నారు.



# కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న ఎంపిపి మహిపాల్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం పొట్యా గ్రామపంచాయతీకి వెళ్లే రహదారి, బంద్రేవ్ తండా, సిరిపెల్లి, భారీ వర్షానికి కోతకు గురయ్యారు. శుక్రవారం రోజున ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి కోతకు గురైన రోడ్లను పరిశీలించి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా పనులు చేపడుతామని తెలిపారు. మండలంలో వర్షపాతం ఎక్కువ నమోదైందని ప్రజలు అవసరం ఉంటేనే బయటకు రావాలని తెలిపారు.

# భక్తి ప్రపత్తులతో వరలక్ష్మీ వ్రతం


**-పది కాలాలపాటు సౌభాగ్యంగా ఉండాలని, దీర్ఘ సుమంగళీ వ్రతం**

**-నస్పూర్‌లోని తిరుమల అపార్ట్‌మెంట్లో నిష్టతో వ్రతమాచరించిన ముత్తైదువుల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



శుక్రవారం రోజున నస్పూర్‌లోని తిరుమల అపార్ట్‌మెంట్‌లో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన మహిళా మణులు ఈ వ్రతాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదాయాలలో 'శ్రావణ మాసం' అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని ఈ మాసంలో అందరి ఇళ్లు మామిడి తోరణాలు పసుపు గడపలతో, ముత్తైదువుల రాకపోకలతో కళకళ లాడుతూ ఉంటాయి. ఈ మాసంలో ముఖ్యమైన వత్రాలు 1) శ్రీ వరలక్ష్మీ వ్రతం 2) శ్రీ మంగళ గౌరీ వ్రతం, శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారం వరలక్ష్మీ, మంగళవారాలలో మంగళ గౌరీని పూజించా లన్నారు, శ్రీ వరలక్ష్మీ మంగళగౌరీ వ్రతాలు ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్యకరమైన "ఐదవతనం" కలకాలం నిలుస్తుందని ప్రతీతి శ్రావణ మాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపు కుంటా మన్నారు. వరలక్ష్మీ దేవి, విష్ణుమూర్తి భార్య, హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవీని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండుగను ముఖ్యంగా వివా హమైన అతివలు నిర్వ హిస్తారు. వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టక్ష్ములను పూజించిన ఫలం లభిస్తుందనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా యువతులు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు సంపద లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం



**-వరలక్ష్మీ వ్రతం చేయుటకు నవవధువులకు నియమాలు....**

తొలిసారిగా నవ వధులు ఈ వ్రతాన్ని ఆచరించేటప్పుడు తల్లిగాని, అత్తగాని పక్కనే ఉండి వ్రతాన్ని చేయించడం శ్రేష్టం. అలాగే తొలివాయనాన్ని తల్లికి ఇవ్వడం ఉత్తమం, ఒకవేళ అందుబాటులో లేనట్లయితే అత్తగారికి ఇవ్వాలని పెద్దల వాక్కు. వ్రతాన్ని ఆచరించే మహిళలు వ్రతాన్ని ఆచరించే ముందు రోజు ఆచరించిన రాత్రి తప్పనిసరిగా ఉపవాసం చేయాలి. వ్రతాన్ని ఆచరించే సమయాలలో దాంపత్య సుఖానికి దూరంగా ఉండాలి. తప్పని సరిగా కాళ్లకు పారాణి, చేతులకు గోరింటాకు, ఆభరణాలు ధరించాలి. వ్రత అనం తరం తప్పని సరిగా ఐదుగురు ముత్తైదులకు వాయనాలు సమ ర్పించాలి. కొత్తగా వివాహామైన స్త్రీలు తమ మాంగల్యాన్ని పది కాలాలపాటు పచ్చగా కాపాడమని కోరుతూ మంగళ గౌరీ వ్రతం కూడా శ్రావణమాసంలో వచ్చిన మంగళవారాలో మంగళ గౌరీని పూజిస్తారని తెలిపారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల దీర్ఘసుమంగళీయోగం, భోగభాగ్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.లక్ష్మీ, కే.కవిత, యన్.హరిత, ఎం.కవిత, ఎల్.కృష్ణవేణి, జి.లక్ష్మీ, ఏ.పరిమళ, పి.కళావతి, ఏ.సునీత, టి.వనజ, కే.స్వరూప, టి.పద్మ, ఆర్.అషాలత, పి.నవనీత, జి.భవాని, బి.సునీత, టి.భాగ్యలక్ష్మీ, పి.పద్మ, వై.సంజన, పి. వనజ, ఏ.ఇంద్ర, ఎల్.మంజుల, హెచ్.సునీత, తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్ రెడ్డి**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఓ.సిలో నిలిచిన నీటిని పంపుల ద్వారా బయటికి పంపాలని వర్షపు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి, డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆర్కే ఓసిపిని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని అదేవిధంగా ఓపెన్ కాస్ట్ క్వారీలో వర్షం నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.గోవిందరావు, ఏ.జి.ఎం. అండ్ ఎం., జె.నాగరాజు, మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ మహేందర్ పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో పర్యటించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీలో మరుగునీటి నాళాలు, కల్వర్టు సమస్యల గురించి శుక్రవారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో కాలినడకన తిరుగుతూ మురుగునీటి నాళాలను పరిశీలించారు. ప్రజలకు సౌకర్యార్థం తాత్కాలికంగా మురుగునీటి నాళాలు, తదితర సమస్యలు పరిష్కరించి రానున్న రోజుల్లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో నూతన కల్వర్టు, నాళాలు, పలు అభివృద్ధి పనులు చేపట్టి శాశ్వతంగా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అందుకు స్థానిక కౌన్సిలర్ రామగోని తులసీ నర్సాగౌడ్, కాలనీ అభివృద్ధి కమిటి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.

## మణిపూర్ ఘటన దేశానికి సిగ్గుచేటు

**- తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మణి పూర్‌లో మహిళలపై జరిగిన అత్యా చారం, హత్య లకు సిగ్గు చేటని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య అన్నారు. శుక్రవారం రోజున ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మణిపూర్‌లో ఘటనకు పాల్పడిన వారిని వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఆదివాసులను దేశంలో ఎక్కడా లేకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని మతాల పేరుతో ఆదివాసులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. మణిపూర్‌లో మెజార్టీ వర్గమైన మైతేయిన్‌లు, మైనార్టీలైన కుకీ గిరిజనులకు మధ్య హింస పెట్రేగిన మే 4న మైతేయిన్‌లు అత్యంత పాశవికంగా కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం హత్య చేయడం దారుణం అని, సాయుధులైన యువకులు దారిపొడవునా వారి మర్మావ యవాలను తుడుముతూ పైశాచిక అనందం పొందడం అమానవీయం అని ప్రశ్నించారు. కేంద్రం నైతిక బాధ్యత వహించి ఆదివాసులకు న్యాయం చేయాలని, దాడులను వెంటనే నిలిపివేయకుంటే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని, లేనిపక్షంలో హైవేలను దిగ్బంధిస్తామని హెచ్చరించారకు. నింధితులను వెంటనే ఉరి తీయాలని, మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సాయన్న, సాకి లక్ష్మణ్, చిన్నయ్య, మల్లేష్, చుంచు శ్రీనివాస్, రాజేశ్వర్, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్ సంకల్ప సభను విజయవంతం చేయాలి

**...ఏటీఏ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్**

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని పటేల్‌గార్డెన్స్‌లో నిర్వహించే పాత పెన్షన్ సంకల్ప సభ రథయాత్రను విజయవంతం చేయాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తలండి లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే సంకల్పంతో చేపట్టిన రథయాత్రకు జిల్లాలోని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు, ఉదోయగ, ఉపాద్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గని ఆయన కోరారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేంత వరకు ప్రతీ ఒక్కరు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

**మంచిర్యాల వార్త**

## జైపూర్ ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరాంపూర్ జియం

నస్పూర్, ప్రభాతవార్త



ఇటీవల జైపూర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన బి.మోహన్‌ను శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఏసీపీ మోహన్‌కు జీయం బి.సంజీవ రెడ్డి పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో జియంతో పాటు సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్ పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు, సింగరేణి అధికారులు అప్రమత్తంగా ఉండాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇందారం గోదావరి బ్రిడ్జి వద్ద వరద నీటి ప్రవాహాన్ని జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీయం వరద నీటి ప్రవాహం, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి విడుదలవుతున్న నీటి వివరాలను ప్రభుత్వ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరి నీటి ప్రవాహం పెరిగితే అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఇందారం ఉపరితల గని, ఐకె 1ఏగని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసా పట్టణంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం రోజు ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అందజేశారు. పెండపు భోజన్నకు రూ.లక్ష, అల్లిం సాయినాథ్‌కు రూ. లక్ష, రాజేశ్వర్‌కు రూ.62000, మహేష్‌కు 14000, సాయినాథ్‌కు 125000, నడిపి రాజన్నకు 12000 రూపాయలు మొత్తం నాలుగు లక్షల 18 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు విఠల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పి.కృష్ణ, భైంసా టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తోట రాము, మాజీ వైస్ చైర్మెన్ ఆసిఫ్, సాయినాథ్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు గంగాధర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రసంజిత్ అగ్రే, దేవిదాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

**... మండల వ్యవసాయాధికారి రామకృష్ణ**

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త*

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి, సారసాలా గ్రామాలలో సందర్శించి గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు పలు సూచనలు,సలహాలు చేశారు. పత్తి పంటలో మొక్కల సాల్ల మధ్య నీరు నిల్వకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని, అధిక వర్షాల వలన ప్రతీ మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉన్నందున దీనిని అధిక మించడానికి



మొక్క వయస్సును బట్టి 10 గ్రాముల పోటాషియం నైట్రేట్ లేదా 19:19:19 లీటరు నీటిలో కలిసి పిచికారి చేయాలని అన్నారు. అదే విధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పోటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో చేసుకోవాలని అధిక తేమ వలన పత్తి మొక్కలను వేరుకుళ్ల తెగులు సోకడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని నివా రణకు 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైట్ (సీఓసీ) లేదా ఒక గ్రామం కార్బండజీమ్ లీటరు నీటికి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదల చుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలని, అలాగే రైతులు అవసరం ఉంటే తప్ప పంటల పొలాలకు వెళ్లకూడదని సూచించారు. అవస రమైన ఎరువులు వేసి రైతులు ఖర్చు పెంచు కోకూడదని తెలిపారు. 9985328868 కాల్‌చేసి సలహాలు, సూచనలు, సందేహాలు నివృత్తి చేసు కోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో రైతులు ఉన్నారు.

# కాగజ్‌నగర్ నుండి కాశీ యాత్రకు వెళ్లిన్న వైశ్యులు

**... యాత్రికులకు పసుపు, కుంకుమ అందజేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి**

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ నుండి యూపి రాష్ట్రంలోని కాశీ పుణ్యక్షేత్రానికి సుమారు 200 కుటుంబాలు ధనాపూర్ రైల్లో శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి కాశీ యాత్రికులకు పసుపు, కుంపుమలు, అల్పాహారం, ఒడిబియ్యం అందజేసి యాత్ర విజయవంతం చేసుకొని తిరిగి రావాలని కోరారు.

**ఎమ్మెల్యే యాత్ర అనంతరం అధికం .....**

ఒకప్పుడు కాశీ పుణ్యక్షేత్రానికి వెళ్లాలంటే పెద్ద మనుషులే వెళ్లేవారు కానీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిత్యాన్నదాన సంత్రం ఏర్పాటుకు రెండేళ్ల ముందు 21 మంది సభ్యులతో యాత్రకు వెళ్లి శివుడి పూజ, యాగం, అన్న పూర్ణదేవికి అక్కడి పురో హితులతో ప్రత్యేక పూజలు చేసి వచ్చిన నాటి నుండి చుట్టుపక్క ప్రాంతాల నుండి కాశీ యాత్రకు కుటుంబ సభ్యులతు కలిసి వెళ్తున్నారు. రైల్వే స్టేషన్‌లో యాత్రకు వెళ్లే వారికి కాగజ్‌నగర్



మార్కెట్ కమిటి ఛైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, పలువురు వ్యాపారులు హ్యాపి జర్నీ తెలిపారు.

## రామయ్యపల్లె పీరీలను దర్శించుకున్న ఎమ్మెల్యే దుద్దిళ్ళ

రామగిరి–ప్రభాతవార్త

రామగిరి మండలం రామయ్యపల్లె గ్రామంలోని మసీదులో మొహర్రం ప్రారంభ వేడుకల్లో భాగంగా పీరీలను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీదర్ బాబు. ఈ సంధర్భంగా వారు



మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు కలిసి ఎంతో సంతోషంగా జరుపుకునే మొహర్రం పండగా మతసామరస్యాన్ని తెలియజేస్తుంది అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతో కలిసి మెలిసి మొహర్రం వేడుకలల్లో పాల్గొనాలని ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారొగ్యాలతో ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తూ ఈ ప్రాంత ప్రజలు కులమతాలకతీతంగా కలిసికట్టుగా ఉండాలని అల్లాను ప్రార్థించానని పేర్కొన్నారు. వారి వెంట సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, కాంగ్రేస్ నాయకులు తోట చంద్రయ్య, బర్ల శ్రీనివాస్, ఆరెల్లి శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, తీగల సమ్మయ్య. కాటం సత్యం, కన్నూరి రాజేశం, సది నిర్వాహకులు కొండపర్తి సతీష్, గట్టయ్య, నరసయ్య. శ్రీకాంత్, సూర్య, రాకేష్ పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ సమస్య లేకుండా చూడండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు వరద నీరు చేరడం, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వేస్తున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ సమస్య లేకుండా చూడాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేస్తున్న నేపథ్యంలో గోదావరి నదికి అధిక మొత్తంలో వరద నీరు చేరడం జరుగుతుందని, గత సంవత్సరం బ్యాక్ వాటర్ కారణంగా గోదావరిఖని పట్టణం సప్తగిరి కాలనీ వరద నీటిలో మునిగి ఇబ్బందులుపడ్డారని తెలిపారు. గోదావరి నది పరిసర ప్రాంతాలు బ్యాక్ వాటర్ సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## 60 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని 2ఎ మోరీ రహదారి


**- తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని 2ఎ మోరీ రహదారి గుండా సింగరేణి కార్మికులు, మంథని, ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తుంటారని, వర్షాకాలం వచ్చిందంటే ఈ దారి వద్ద మోరీ నీరు నిండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, 60 ఏళ్లుగా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం 2ఎ మోరీ వద్ద తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌కు ఏటా 100 కోట్ల రూపాయల నిధులు వస్తున్నాయని గొప్పలు చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే, మేయర్‌లు ఇప్పటి వారి పాలనలో మొత్తం 400 కోట్ల వరకు రావాలని, అసలు ఆ నిధులు వచ్చాయా, ఒక వేళ వస్తే ఎక్కడ ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. మంత్రి కెటిఆర్ ఇటీవల గోదావరిఖనిలో పర్యటించిన సందర్భంగా 112 కోట్ల 65 లక్షల రూపాయలు రామగుండం కార్పొరేషన్‌కు కేటాయిస్తామని చెప్పారని, కానీ ఒక్క రూపాయి ఇప్పటికీ విడుదలకాలేదని అన్నారు. 2ఎ మోరీకి పోయే కల్వర్టు మేయర్ డివిజన్ నుంచి వెళ్తుందని, కానీ తన డివిజన్‌లో ఉన్న ఒక కల్వర్టును బాగు చేయించుకోలేకపోతున్నారని, 2ఎ మోరీ సమస్య స్థానిక ఎమ్మెల్యే, మేయర్‌ల అసమర్ధతకు నిదర్శనమని అన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని, లేకపోతే కార్పొరేషన్ ముందు ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అల్లెపు తిరుపతి, బాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చెరుకు పైడి, జి. అఖిల్ వర్మ, దీక్షిత్, సాగర్, అఖిల్, రాజేందర్, మహేందర్, పల్లె మహేష్ తదితరులున్నారు.



# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**.. తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్**

*దహెగాం ,ప్రభాతవార్త :*



ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దహెగాం తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అడా ప్రాజెక్టులో వరద నీరు చేరడంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున లో తట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా వాగులు, ఒర్రెలు దాటవద్దని పశువుల, మేకల కాపరులు వాగులు దాటి మేత కొరకు వెళ్లవద్దని సూచించారు. రైతులు చేను పనులు చేసేటప్పుడు విషకీటకాలు ఉండే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా పనులు చేసుకోవాలని తెలిపారు. పెసరికుంట గ్రామ రెవిన్యూ సహాయకులు విజయ్‌కుమార్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## మాలీ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని బండి సంజయ్‌కి వినతిపత్రం

*కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర మాలీ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని దీనిపై పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందేలా మద్దతు తెలుపాలని తెలంగాణ రాష్ట్ర మాలీ సంఘం అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి శ్రీకాంత్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలేం వెంకటేష్, జిల్లా ఓబీసి మోర్చా అధ్యక్షుడు చాపిడి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యాయుడు నాందేవ్, తులసీరామ్, నారాయణ పలువురు మాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఫేర్వెల్ డే పార్టీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఎ విద్యార్థుల ఫేర్వెల్ డే కార్యక్రమం శుక్రవారం జరిగింది. మెనేజ్మెంట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ వారి ఆలోచనలు కలగజేస్తూ ఉపాధి అవకాశమే లక్ష్యంగా కార్యక్రమాలను రూపొందిస్తూ విద్యార్థులనుప్రస్తుతం ఉన్న అవకాశాలను వినియోగించుకునే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ఆట పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఎఓ సురేష్, మెనెజ్మెంట్ రిప్రజెంటేటీవ్ రాజిరెడ్డి, హెచ్ఓడి డాక్టర్ ఆరిఫ్, రాంమోహన్, కౌసల్య, రమేష్, శ్రీలత, సాయి, శ్రావణి, ఎంబిఎ విభాగ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# జలమయమైన మర్లపల్లి



**బోథ్, ప్రభాతవార్త:**
మండలంలోని మర్లపల్లి గ్రామంలో పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. గ్రామంలోని పలు ఇండ్లలో నీరు చేరడంతో కొన్ని కుటుంబాలు రోడ్డును పడ్డాయి. ఆ గ్రామాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. కనీసం తినడానికి తిండిలేక వస్తులతో ఉన్న పలు కుటుంబాలకు నిత్యావసర సరుకుల కోసం తక్షణ సాయం అందించారు. మండల కేంద్రానికి చుట్టురా ఉన్న గ్రామాలను పరిశీలించిన బలరాం పంటపొలాల్లో నీరు నిండి నష్టపోయిన రైతుల పొలాలను అంచనా వేశారు. దాదాపు వెయ్యి ఎకరాల్లో పత్తి, సోయా పంటలు నష్టపోయారని అన్నారు. కొంత మంది ఇంటి పైకప్పు నుంచి నీరు కరుస్తున్న కుటుంబాలకు టార్పలిన్ కవర్ల (పారీలు)ను అందజేస్తారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన కుటుంబాలకు తగిన సాయం చేయాలని అన్నారు.

## అంగవైకల్యం గల విద్యార్థులకు చెక్కులను అందించిన ఐటీడీఏ పీఓ



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలోని పీఓ చాంబర్‌లో అంగవైకల్యం గల విద్యార్థులకు స్వీకారామ్ ప్రత్యేక కళాశాల సికింద్రాబాద్‌లో చదవడానికి కావాల్సిన ఫీజు చెక్కులను పీఓ చాహత్ బాజ్ పాయ్ అందజేశారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత చదువులు చదవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో డీడీ దిలీప్‌కుమార్, ఏవో రాంబాబు, విద్యార్థులు కుమ్ర చిన్న, సోయం సందీప్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎంపీపీని కలిసిన ఆయిల్ ఫామ్ రైతులు



**బోథ్, ప్రభాతవార్త:**
బోథ్ మండల కేంద్రానికి చెందిన ఆయిల్ ఫామ్ రైతులు శుక్రవారం ఎంపీపీ తుల శ్రీనివాస్‌ను మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ యొక్క సాగు విధానం రైతుల సమస్యలను ఎంపీపీకి రైతులు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీపీపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తడిసిన స్తంభాలను పట్టుకోవద్దని, తడిసిన విద్యుత్ మీటర్లను ముట్టారదని ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో అంటుకోవద్దని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ కోరారు. పోడిగా ఉన్న చిన్న కర్ర లేదా ప్లాస్టిక్ కవర్‌లతో స్విచ్ వేసుకోవాలని, చిన్న పిల్లలన కరెంట్ వస్తువుల వద్దకు రానివద్దని తెలిపారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌కు చేరిన మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు

**ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మండల బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. అక్బర్ పాషా కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరడం జరిగింది. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క అక్బర్‌పాషాకు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే 24 గంటల ఉచిత విద్యుత్, ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ, భూమి ఉన్న ప్రతి రైతుకు ఎకరాకు రూ. 15 వేలు, కౌలు రైతుకు రూ. 15 వేలు, భూమి లేని ఉపాధి హామీ రైతులకు రూ 12 వేలు, రైతు మద్దతు ధర, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, పంట నష్టపోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం అందించే విధంగా కాంగ్రెస్ బరోషా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కో- ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, కన్నాయిగూడెం జెడ్పిటీసీ నామకరణ్ చంద్‌గాంధీ, కన్నాయిగూడెం మండల అ ధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా, పాలడుగు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిచైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన జీపీ కార్మికులు



**ఏటూర్‌నాగారం, జూలై 21, ప్రభాతవార్త:**
తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసి అధ్యక్షులు రాజు, జిల్లా నాయకులు సర్వ వెంకయ్య ల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ములుగు జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం జీవో 51 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జివో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కారోబార్‌లు, బిల్లు కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలనీ వేతనాలతో జీవనం గడుపుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మినాజ్, వెంకటేశ్వర్లు, సమ్మక్క, పద్మ, భూలక్ష్మీ, బాబు, కళ్యాణ్, మండలంలోని 12గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**పరకాల, జులై 21, ప్రభాతవార్త**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబధద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఆగస్టు రెండో వారంలో జరగబోయే ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభ బహిరంగ సభకు మాదిగ ఉపకులాల విద్యార్థులు లక్షలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఏకు శంకర్‌మాదిగలు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అమరధామంలో మండల అధ్యక్షులు కోగిల ప్రేమ్‌మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు తిరుపతి, ఏకు శంకర్‌లు మాట్లాడుతూ మాదిగల చిరాకాల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చట్టబద్దత కల్పిస్తామని బిజెపి హామి ఇచ్చి నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్నా నిర్లక్ష్యం చేస్తూ మాదిగ జజాతిని మోసం చేస్తుందన్నారు.

## వ్యవసాయాధికారి క్షేత్ర సందర్శన

**జైనథ్, ప్రభాతవార్త:**
మండల వ్యవసాయ అధికారి వివేక్ ఇటీవల కురిసిన వర్షాలకు పంటల పరిస్థితి ఎలా ఉందని అని తెలుసుకోవడానికి క్షేత్ర సందర్శన శుక్రవారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పత్తి చేలల్లో పల్లపు, మతకల్లో నీరు నిలువ గమనించడం జరిగింది. రైతులు కాల్వలు ఏర్పాటు చేసుకొని పంట చేలల్లో ఆగిన నీటిని వర్షాలు తగ్గిన వెంటనే తొలగించుకోవాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉండడంతో తెగుళ్ల సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఎక్కడైతే నీరు నిల్వ ఉండి ఆకులు ఎర్రబరాయో అట్లాంటి పంట చేలలో రైతులు విధిగా 600 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్, 20 గ్రాముల ప్లాంటమైసిస్ అనే మందును 200 లీటర్ల నీటిలో కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలని తెలిపారు.

## భారీ వర్షాల కారణంగా తెగిపోయిన రోడ్డు వంతెన







**ఉట్నూర్, ప్రభాతవార్త:**
భారీ వర్షాల కారణంగా సాలేవాడ(కె) నుంచి పులిమడుగు వెళ్లే రోడ్డు మధ్యలో తెగిపోయింది. రోడ్డు తెగిపోయిన రాకపోకలు నిలిచిపోయాయి. చాలా గ్రామాలు ఉంటాయి. వెంటనే పరిష్కారం చేయాలని చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఈవిషయం సర్పంచ్ నందకుమార్, సింగరే భారత్, పులిమడగు ఎంపీటీసీ బలరాం వెంటనే ఎంపీపీ పంద్ర జైవంత్ రావుకి డీఈ రమేశ్‌కి సంప్రదించారు. వెంటనే ఎంపీపీ డీఈ తెగిపోయిన వంతెన దగ్గ ఉన్నత అధికారులను తీసుకొచ్చి ఈ వంతెన త్వరలో సమస్యను పరిష్కరించేలా చూడాలని అధికారులను ఎంపీపీ సూచించారు. వారి వెంట డీఈ రమేశ్, పులిమడుగు ఎంపీటీసీ బలరాం, సాలేవడ (కె) సర్పంచ్ నందకుమార్, ఉట్నూర్ మండల మాజీ అధ్యక్షులు సింగారే భారత్, అధికారులు గ్రామస్తులు ఉన్నారు.

## పొచ్చెర జలపాతం మూడు రోజుల వరకు సందర్శన బంద్

**బోథ్, ప్రభాతవార్త:**
మండలంలోని పొచ్చెర జలపాతం మూడు రోజుల పాటు మూసి చేస్తున్నట్లు ఎఫ్‌ఆర్‌ఓ ప్రమోద్ తెలిపారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో దూర ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులు జలపాతాన్ని వీక్షించడానికి అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు. భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఈ దృష్ట్యా ప్రమాదాలు నివారించడానికి సోమవారం వరకు జలపాతాన్ని మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఈవిషయం సందర్శకులు గ్రహించి అటవీ అధికారులకు సహకరించాలని కోరారు.



# మణిపూర్ మహిళలపై దాడులకు కాంగ్రెస్ నిరసన

**ములుగు జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో**

**ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజీనామా చేయాలి**

**మణిపూర్ ప్రభుత్వం రద్దుకు ఎమ్మెల్యే సీతక్క డిమాండ్**



**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :**
మణిపూర్ లో మహిళలపై దాడులను నిరసిస్తూ కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు పట్టణంలోని జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో జరిపి, నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పాల్గొని మాట్లాడుతూ దేశం లోని మహిళలపై ఏదో ఒకరకంగా దాడులు జరుగుతున్నాయని, దీనికి నిదర్శనం మణిపూర్ లో జరిగిన మహిళలపై దాడులేనని అన్నారు. అధాని ఆస్తులు పెంచుకోవడానికి మణిపూర్లో 53 వేల ఎకరాల్లో మైనింగ్ కోసం అక్కడి ప్రజలపై మహిళలపై విచక్షణ రహితంగా కొడు తూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ కొడుతూ చంపుతున్నారని, ఈ విషయంపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందించకపోవడం బాధాకారమని ఆమె ఆవేదన చెందారు. ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ నరేంద్రమోడీ ప్రభుత్వం రాజీనామా చేయాలని, మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని సీతక్క డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాం గ్రేస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ. ఆయూబ్ ఖాన్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు ఎండీ. చాంద్ పాషా, ఎంపీపీ విజయ స్వరూప, జడ్పీటీసీ పుల్సం పుష్పలత శ్రీనివాస్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతని ప్పుల బిక్షపతి, సహకారం సంఘం అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే రేగ కాంతరావు**



**వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వరద ముంపు ఉన్న ప్రాంతాలలో ప్రభుత్వ చీఫ్ విప్,పినపాక ఎమ్మెల్యే రేగ కాంతరావు పర్యటించారు.ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అధికారులు అందుబాటులో ఉండి వారికి దిశానిర్దేశం చేయాలన్నారు.పర్యటనలో భాగంగా ఉప్పేడు వీరాపురం పంచాయతీ ముంపు గ్రామాల్లోని ప్రజలతో అయన మాట్లాడారు టేకులబోరు,తుర్సా వానిగూడెం,వెంగళరావుపేట ప్రజలు వారి సమస్యలను అయన దృష్టికి తీసుకువెళ్ళరు వారికి వేరేప్రాంతంలో ఇళ్ళ స్థలాలు ఏర్పాటు చేసి ఇళ్ళు నిర్మించాలని వారు కోరడంతో సమస్యను అదిస్టానం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరానికి కృషిచేస్తా అని వారికి హామి ఇచ్చారు.అనంతరం స్దానిక అర్అండ్బి అతిధి నివాసంలో విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు ఈసందర్భంగా అయన మాట్లాడు తూ భద్రాచలం వద్ద గోదావరి ఉదృతి పెరుగుతుండడంతో సిఎం కేసిఆర్ అదేశాలతో జిల్లా యంత్రాగం,జిల్లా మంత్రి పువ్వాడతో కలిసి వరదలపై సమీక్ష జరపడం జరిగింది అని గతంలో జరిగిన తప్పులు దోర్లకుండా ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం అన్నారు అందులో భాగంగా వెంకటాపురం,వాజేడు మండలాల ముంపు ప్రాంతాల ప్రజలను,అధికారులను అప్రమత్తం చేయడంతోపాటు పునరావాస కేంద్రాలు ఏర్పాటులను పరిశీలించడం జరిగింది అన్నారు ఈకార్యక్రమంలో జెడ్పీచైర్పర్సన్ బడే నాగ జ్యోతి, జెడ్పీటిసి పాయం రమణ,మాజీమర్కెట్ కమీటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య,మండల అద్యక్షుడు గంపా రాంబాబు,కార్యదర్శి పిలారిశెట్టి మురళి,సర్పంచ్లు చిడెం యామిలి,పూనెం శ్రీదేవి అధికార ప్రతినిధి డర్రా దామోదర్ తదితరులు పాల్గోన్నారు.

## సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని వినతి



**వెంకటాపురం (నూగూరు), జూలై 21,ప్రభాతవార్త:**
మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలంగాణ బిజేపి అద్యక్షుడిగా కిషన్రెడ్డి శుక్రవారం నాడు ప్రమాణస్వీకారం చేయడంతో అకార్యక్రమానికి అయన హాచరైయ్యారు.ఈసందర్భాంగా అయనకు శుభకాంక్షలు తెలిపిన అయన ఇదే కార్యక్రమంలో ఈటల రాజేందర్,ఎంపి అర్విందలను కూడ కలిసిన అయన భద్రాచలం నియోజక వర్గం వ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిఫ్కరించడంతో వాజేడు, వెంకటా పురంలోని పలు సమస్యలు సత్వరమే పరిష్కరం అయ్యేల చూడలని వినతిపత్రం అందజేశారు.

## మొగిలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**వెంకటాపూర్, జూలై 21, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొండ మొగిలి అనారోగ్యంతో మృతి చెండటంతో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేశ్, ఎంపీపీ భర్త, జిల్లా నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, గ్రామసర్పంచ్ గట్టు కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ లతో పాటు పలువురు నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు వీరగాని సాంబయ్య, మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, బండ్ల రాజయ్య, చిర్ర వీరస్వామి, కొత్తపల్లి ఆనందం, పత్రి దశరథం, టిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొనా న్నరు.

## ఎస్ఐ వెంకటేశ్వరరావు సేవలు మరవలేనివి

**తాడ్వాయి ప్రభాతవార్త:**
శుక్రవారం తాడ్వాయి మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ఎస్ఐ వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని, ఆయన చేసిన సేవలు, పనులు ఎంతో గొప్పవని ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దండుగుల మల్లయ్య అన్నారు. వెంకటేశ్వరరావు ఆయాములో మేడారం జాతరను విజయవంతం చేసి తల్లి ఆశీస్సులు పొందారన్నారు. అనంతరం మండలంలోని బిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి మొక్కను బహుమతిగా ఇచ్చి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ పులుసుం పురుషోత్తం, పైర్వ అధ్యక్షులు, దిడ్డి మోహన్రావు, ముంద్రాతి రాజశ్రీ, బండారి చంద్రయ్య, సర్పంచులు నాగేశ్వరరావు, పులూరు గౌరమ్మ, సమ్మిరెడ్డి, శ్రీధర్, చిడం బాబురావు, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, కాయితి లింగచారి, శివరాజ్ నాగక్క, రఫిక్, వసంతరావు, గ్రామకమిటీ అధ్యక్షులు రంగు సత్యం, యాలం విక్రమ్, సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి, రజాక్, శ్రీను పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు ర్యాలీని విజయవంతం చేయాలి

**టిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్**

**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :**
సిపిఎస్ రద్దును కోరుతూ టిఎస్సిపిఎస్ఈయు తలపెట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని టిటియు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్ తెలిపారు. ములుగులో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 22న గట్టమ్మ దేవాలయం వద్ద ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ ర్యాలీలో జిల్లాలోని మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ప్రాథమిక సభ్యులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపనిచ్చారు. ఈ సందర్భంగా టిటియు ప్రధానకార్యదర్శి గోరంట్ల రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడు బి. రాజమౌళి, జగన్ కుమార్, అమెరిశెట్టి సారంగపాణి, జిల్లా నాయకులు పర్వతాల బిక్షపతి, పర్వతాల సతీష్ కుమార్, పోలిశెట్టి రామారావు, సౌందర్య, హేమలత, సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీతక్కకు కాంగ్రేస్ నాయకుల ఘన స్వాగతం



**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :**
అమెరికాలో జరిగిన తానా సభలకు హాజరై తిరిగి వచ్చిన ములుగు ఎమ్మెల్యే సీతక్కకు కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. మొదట గట్టమ్మ తల్లి వద్దకు వచ్చి తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత కాంగ్రేస్ నాయకులు ఆమెను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, నల్లెల భరత్ కుమార్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న , నాయకులు ఓంప్రకాశ్, గండె శ్రీను, మర్రి రాజు, బోడ రఘు, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అంగోత్ వంశీ, గుండెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల భిక్షపతి సీతక్కను శాలువాతో సన్మానించారు.

## లక్ష్మీదేవిపేటలో మాజీ ఎంపీటీసీ మృతి


**వెంకటాపూర్, జూలై 21, ప్రభాత వార్త :**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ ్మదేవిపేటలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ మొగిలి (68) తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతిలో గ్రామంలో తీవ్ర విషాదచాయలు నెలకొన్నాయి. మొగిలి గత కొన్ని సంవత్సరాలుగా మధుమేహ వ్యాధితో బాధపడుతూ కాలును సైతం పోగొట్టుకున్నాడు. వ్యాధి ముదరడంతో దాని ప్రభావం మూత్రపిండాలపై పడి అవి చెడిపోయాయి. అతని



కుమారుడు కొండ శంకర్, భార్యలతో పాటు కుటుంబ సభ్యులు వరంగల్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డయాలిసిస్ చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో శరీరంలో రక్తం తక్కువగా ఉండటంతో రక్తం ఎక్కిస్తుండగా పక్షవాతం వచ్చింది. ఇక అప్పటి నుండి ఇంట్లోనే ఉంటూ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## మాజీ ఎంపీటీసీ మృతి కాంగ్రేస్ పార్టీకి తీరని లోటు

**వెంకటాపూర్, జూలై 21, ప్రభాతవార్త :**
మాజీ ఎంపీటీసీ కొ ండ మొగిలి మృతి కాంగ్రేస్ పార్టీకి తీరని లోటని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములు గు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కొండ మొగిలి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతిలు వచ్చి మొగిలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మొగిలన్న మొదటి నుండి కాంగ్రేస్ పార్టీలో ఉంటూ ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి పాటుపడ్డాడని ఆమె తెలిపారు. ఈ కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చినా తాను చేయూతనందిస్తానని సీతక్క ఈ సందర్భంగా హామి ఇచ్చారు. కాగా ఈ సందర్భంగా కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు.



# లక్కీడ్రా పద్ధతిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు విద్యార్థుల ఎంపిక

**... జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హత గల షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులను లక్కీడ్రా పద్ధతిని ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ సజీవన్‌తో కలిసి లక్కీ డ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లక్కీ డ్రా పద్ధతిన విద్యార్థుల ఎంపిక ప్రక్రియ సజావుగా



సాగిందని 1వ తరగతిలో ప్రవేశం కోసం 40 దరఖాస్తులు రాగా 31 మందిని అర్హులుగా గుర్తించి ఎంపిక చేయడం జరిగిందని 5వ తరగతిలో 71 దరఖాస్తులు రాగా 48 మందిని అర్హులుగా గుర్తించి 49 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు చిత్త శుద్ధితో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, పీఎస్ఎస్ డబ్ల్యు ఆర్ఎస్ కోఆర్డినేటర్, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేని వాన

**.. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు**

**... దిందా వాసులకు స్తంభించిన రాకపోకలు**

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని గత మూడు, నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దిందా-కేతిని గ్రామాల మధ్య ఉన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో దిందా గ్రామస్థులకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. బాహ్య ప్రపంచంలో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. గూడెం ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహించడంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. గూడెం ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. బాబాసాగర్ నాయికపు గూడెం వాగు, బాలాజీ అనుకోడ-రవీంద్ర నగర్‌లో లేవల్ వంతెనపై నీరు రావడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పాడ్డాయి. కాగా తహసీల్దార్ మస్కూర్ అలీ, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంపీఓ సుధాకర్‌రెడ్డి, ఎస్సై విజయ్ ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి ప్రదేశాల్లోకి ఎవరూ కూడా చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు. దిందా గ్రామానికి వెళ్లడానికి ప్రవేశం లేదని వాగు వద్ద బోర్డు ఏర్పాటుతో పాటు, తాళ్లతో వాగుకు అడ్డంగా కట్టించారు.



**భోజన సదుపాయం ఏర్పాటు..**

దిందా గ్రామస్తులు 8 మంది ఊరు నుండి పనుల కోసం బయటికి వచ్చారు. వాగు ఉధృతి కారణంగా ఊరికి పోలేని దుస్థితి ఉండడంతో తహసీల్దార్ మస్కూర్‌అలీ స్పందించి కేతిని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆశ్రయం ఇచ్చి భోజన సదుపాయం ఏర్పాటు చేయాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రతి ఒక్క పోలీసు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

**-ఆరు నెలలలో గణనీయంగా తగ్గిన రోడ్డు ప్రమాదాలు, నేరాలు**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:

శుక్రవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన నెల వారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న 48 గంటలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు ఉన్నందున ప్రతి ఒక్క పోలీసు అధికారి అప్రమత్తంగా ఉండి అత్యవసర సమయంలో అతి త్వరగా స్పందించి సంఘటన స్థలాలకు చేరుకునే విధంగా ఉండాలని సూచించారు. వర్షాల దృష్ట్యం వాగులు పొంగిపొర్లడం సర్వ సాధారణం లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తంగా ఉంచి అవగాహన కల్పించాలని, లోవర్ బ్రిడ్జిలు, బ్రిడ్జిలపై నీటితో పొంగు తున్న వాటిలోకి ప్రజలు దాట కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నూతన నంగా జిల్లాకు వచ్చిన పోలీసు సిబ్బందికి తమకు కేటాయించిన మండలంలోని ప్రాంతాలపై పూర్తి అవగాహనను కలిగి ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.గత నెలలో 16



వర్టికల్స్, సాంకేతిక నికితనులకు సంబంధించిన పోలీసు అధికారులను ఉత్తమ ప్రతిభ కనబర్చిన 35 మంది సిబ్బందికి పోలీసు అధికారుల సమక్షంలో ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సాహించారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎస్ శ్రీనివాస్‌రావు, డీఎస్పీలు ది ఉమేందర్, పోతారాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఐసీటీ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన పీఓ

ఉట్నూర్, ప్రభాతవార్త:

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న బీఎడ్ కళాశాల, ఉట్నూర్‌లో ఐసిటీ (ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) కంప్యూటర్ ల్యాబ్ నూతనంగా సరఫరా చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ ప్రారంభించారు. ఈకా ర్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు డి. దిలీప్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మేస్రం మనోహర్, అధ్యాపకులు బి. రామారావు, డి. వెంకటేశ్వరరావు, సునీత, మడావి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై నాట్లు వేసిన కాంగ్రెస్ నాయకులు

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రహదారిపైన కాంగ్రెస్ నాయకులు శుక్ర వారం రోజున ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై పేరుకు పోయి ఉన్న బురద నీటిలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు మధ్యలో ఆపివేయడంతో మంచిగా ఉన్న రోడ్డు గుంతలమయంగా మారి దారుణంగా తయారైందని అన్నారు. దీనివలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, వాహనాలు చెడిపోతున్నాయని అన్నారు. ఈ రోడ్డు వెడల్పు పనులను స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్, మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. వెంటనే పనులు పూర్తి చేయకపోతే తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుగ్లావత్ కిశోర్ నాయక్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు షబ్బీర్ పాషా, తోట సత్యం, గంగ నర్సయ్య, అమనుల్లా ఖాన్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు స్థానాచలనం సర్వసాధారణం

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

**-ఇద్దరు రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సేవలు మరువలేనివి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఇటీవలే బదిలీ అయిన ఇద్దరు రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న బదిలీ ప్రక్రియలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్‌కి చెందిన గడికొప్పుల వేణు, ఎం వంశీకృష్ణ ఇద్దరు రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ జిల్లా నుంచి జగి త్యాల, హైదరా బాద్‌లకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బం దితో మాట్లా డారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి స్థానచలనం సర్వసాధారణమని పేర్కొన్నారు. ఇరువురు అధికారులను సిబ్బంది సమక్షంలో పూలమాల శాలువాతో అలంకరించి బహుమతిని అందజేసి సత్కరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. సమాజంలో పోలీసు శాఖది ప్రత్యేక స్థానం అని తెలిపారు. ప్రతి ఒక్క సమస్యను పూర్తి చేయాలంటే సరైన పద్ధతి, సరైన సమయంలో సరైన విధానంలో పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధికారులు అదనపు ఎస్పీ ఎస్ శ్రీనివాస్‌రావు, డీఎస్పీలు వి ఉమేందర్, పోతారాం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు సబ్ ఇన్స్‌పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం

బోథ్, ప్రభాతవార్త:



కురుస్తున్న భారీ వర్షాలకు అతలాకుతలం అవుతూ రోడ్డున పడ్డ కుటుంబాలకు తక్షణ సాయం కింద ఎంపీపీ తుల శ్రీనివాస్ రూ.30,000ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో మర్లపల్లి గ్రామం ఇండ్లలోని భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో దాదాపు 34 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇండ్లలోని నిత్యావసర సరుకులతో సహా వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఇంటి ముందర కట్టి మీదున్న రెండు మూగజీవాలు ప్రాణాలు వోదిలాయి. శుక్రవారం మర్లపల్లి గ్రామాన్ని ఎంపీపీ తుల శ్రీనివాస్ సందర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. సుమారు 1000 ఎకరాల పంట నష్టం జరిగినట్లు అంచనా వేయడం జరిగిందని, నష్టం వాటిల్లిన వివరాలు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందని, జిల్లా అధికారులను గ్రామాలకు పంపించి నష్టాన్ని అంచనా వేసి వెంటనే నష్టపరిహారాన్ని బాధితులకు అందజేయాలని కోరారు.వీరితో పాటు బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ మహిపాల్, జుగాది రావు, సర్పంచులు దేవేందర్ విజయ్ బాబు సింగ్ పాల్గొన్నారు.